بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 20.05.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) కాలములో తిరుగుబాటుదారులకు విరుద్ధంగా చేపట్టిన ప్రణాళికల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 20.05.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ యమామ యుద్ధ వివరములను ప్రస్తావించిరి. యమామలో యుద్ధ నైపుణ్యము గల జాతి బనూ హనీఫ నివాసముండెడిది. వారి గురించి తఫ్సీర్ ఖుర్తు (రహ్మ)లో సూక్తి
سَتُدۡعَوۡنَ اِلٰی قَوۡمٍ اُولِیۡ بَاۡسٍ شَدِیۡدٍ تُقَاتِلُوۡنَہُمۡ اَوۡ یُسۡلِمُوۡنَ (అల్ ఫతహ్:17) అనగా “మీరు యుద్ధ నైపుణ్యము గల ఒక జాతితో యుద్ధము చేయుటకు తప్పక పిలువబడుదురు. వారు విశ్వాసులగు వరకు మీరు వారితో యుద్ధము చేయుదురు.” విశ్లేషణలో ఇట్లు వ్రాసి వున్నది. రాఫి (రజి) బిన్ ఖుదైజ్ ఇట్లు తెలిపిరి. మేము ఈ సూక్తిని చదివేవారము. ఇది ఎవరి గురించో మాకు తెలిసేది కాదు. చివరికి అబూబక్ర్ రజియల్లాహు తఅలా అన్హు మమ్ములను యుద్ధము కొరకు పిలిచినప్పుడు ఈ జాతి గురించే ప్రస్తావన గలదని మాకు అర్థమైనది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి ఏడవ సంవత్సర ఆరంభములో లేదా కొందరి దృష్టిలో ఆరవ సంవత్సరములో వివిధ దేశముల చక్రవర్తులకు ప్రచార ఉత్తరములు వ్రాశారు. అప్పుడు ఒక ఉత్తరము యమామ చక్రవర్తి హౌజ బిన్ అలీ, యమామ ప్రజలకు కూడ వ్రాశారు.

హిజ్రి 9వ సంవత్సరములో వివిధ బృందముల వలె బనూ హనీఫ బృందము కూడ మదీనాకు చేరుకున్నది. ఈ బృందములో ముజాఅ బిన్ మురారతో పాటు రజ్జాల్ బిన్ ఉన్ఫువహ్, ముసైలమ కజ్జాబ్ కూడ పాల్గొనెను. వీరు బనూ నజ్జార్‌లోని ఒక అన్సారీ మహిళ రమ్లు (రజి) బిన్తె హారిస్ విశాల గృహములో బస చేసిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేయుటకు బృందములు వరుసగా వస్తుండెను. బృందముల నివాసము కొరకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలోని ఒక గృహమును కేటాయించిరి. ముసైలమ తన బృందముతో కలిసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అగుటకు రాలేక పోయెను. కొన్ని కథనములు ఇందుకు భిన్నంగా వున్నాయి. హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా వాటిని ప్రస్తావిస్తు ఇట్లనిరి. ముసైలమ వారి సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయినాడనే అధిక కథనములు లభిస్తాయి. బహుశ రెండవసారి వచ్చినప్పుడు భేటి అయి వుండవచ్చు.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లు ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ముసైలమ కజ్జాబ్ మదీనాకు వచ్చి ఇట్లనెను. ఒక వేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన తర్వాత నన్ను ఉత్తరాధికారిగా నియమించినచో నేను వారిని అనుసరించెదను. వారు (సఅస) స్వయంగా అతని దగ్గరకు వెళ్లిరి. అప్పుడు వారి చేతిలో ఖర్జూరపు ఒక కర్ర వుండెను. వారు (సఅస) ఇట్లనిరి. నువ్వు నాతో ఈ కర్ర అడిగినను నేను ఇవ్వను. నువ్వు నీ గురించి అల్లాహ్ తీర్పుకు భిన్నంగా

ముందుకు వెళ్లలేవు. నువ్వు వీపు చూపినచో అల్లాహ్ తఆలా నీ వేర్లు పెకిలి వేయును. నా స్వప్నములో చాలా వరకు చూపించబడిన వ్యక్తి నువ్వే అని నేను భావిస్తున్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆదేశము గురించి హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ప్రశ్నించగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరని హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఉల్లేఖించిరి. ఒక సారి నేను నిద్రిస్తుండగా నా చేతిలో నేను రెండు బంగారు కడియములను చూశాను. వాటి స్థితి వలన నాకు ఆందోళన కలిగినది. అనంతరం వాటిపై ఊదవలెనని నాకు సువార్తవాణి ద్వారా తెలుపబడెను. కావున నేను వాటిపై ఊదినాను. వీటి అర్థము నా తర్వాత బహిర్గతమయ్యే ఇద్దరు అసత్య వ్యక్తులని నాకు అర్థమైనది. కథకుడు ఉబైదుల్లాహ్ (రజి) ఇట్లనిరి. వీటిలో ఒకడు అన్సీ, అతనిని యెమెన్‌లో ఫిరోజ్ హతమార్చెను. రెండవ వ్యక్తి ముసైలమ.

ఈ బృందము యమామ చేరుకున్న తర్వాత ముసైలమ ధర్మభ్రష్టుడై ప్రవక్తుత్వ ప్రకటన చేసెను. నన్ను కూడ వారి (సఅస)తో పాటు ప్రవక్తుత్వములో చేర్చబడెనని చెప్పెను. తన అనుయాయులతో ఇట్లనెను. మీరు వారి (సఅస) దగ్గర నా గురించి ప్రస్తావించినప్పుడు స్థాయి, గౌరవములో అతడు మీ కంటే తక్కువ ఏమియును కాదని వారు (సఅస) అనలేదా? వారు (సఅస) ప్రవక్త అయినందున నన్ను కూడ వారి పనిలో భాగస్వాములుగా చేయబడెనని వారికి తెలిసినందు వల్లనే వారు (సఅస) అలా అన్నారు.

అనంతరం ముసైలమ తన శాసనము మొదలు పెట్టెను. పవిత్ర ఖుర్ఆన్ మాదిరిగా వాక్కులను సిద్ధము చేసుకొని నకలు చేయడం ప్రారంభించెను. వారి కొరకు నమాజ్ క్షమించి వేసెను. ఒక కథనము ప్రకారము ఇషా, ఫజ్ర్ రెండు నమాజులను క్షమించెను. మద్యపానము, వ్యభిచారమును ప్రజల కొరకు ధర్మబద్ధం చేసెను. వీటితో పాటు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సందేశహరులని కూడ సాక్ష్యమిచ్చేవాడు. అతని ఈ మాటలతో బనూ హనీఫ ఏకీభవించెను.

ముసైలమ శక్తి పెరుగుటకు మరో కారణం ఏమనగా యమామ నివాసుడు రజ్జాల్ బిన్ ఉన్ఫువ ఇతనితో కలిసిపోయెను. అతడు ప్రస్థానము తర్వాత పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు మదీనాకు వచ్చెను. అక్కడ అతడు పవిత్ర ఖుర్ఆన్ పఠించి, ధార్మిక బోధన పొందెను. ముసైలమ ధర్మభ్రష్టుడైనప్పుడు అతడిని వారు (సఅస) యమామ ప్రజల కొరకు ప్రజలను ముసైలమ విధేయత నుండి నివారించుటకు పంపిరి. కాని ఇతడు అంత కంటే ఎక్కువ పీడనమునకు కారకుడయ్యెను. ఇలాగే అతడు ముసైలమ అసత్య ప్రవక్తుత్వమును ఒప్పుకోవడంతో పాటు ఒక బూటకపు మాటను అనగా ముసైలమ ప్రవక్తుత్వములో చేర్చబడెనని వారి (సఅస) పేరున చెప్పెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుడైన, పవిత్ర ఖుర్ఆన్ బోధిస్తున్న ఒక వ్యక్తి ముసైలమ ప్రవక్తుత్వము గురించి సాక్ష్యమిస్తున్నాడని చూసిన ప్రజలకు ముసైలమ ప్రవక్తుత్వమును నిరాకరించుటకు మరో దారి కనిపించలేదు. కనుక ప్రజలు తండోపతండాలుగా ముసైలమ వద్దకు వచ్చి బైఅత్ చేయసాగిరి.

ముసైలమ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక ఉత్తరం కూడ ఇట్లు వ్రాసెను. దైవ ప్రవక్త ముసైలమ దైవ ప్రవక్త (సఅస)కు వ్రాయునది ఏమనగా అర్ధ భూభాగము మాది మరో అర్ధ భూభాగము ఖురైష్‌ది. కాని ఖురైష్ న్యాయము చేయరు. దీనికి సమాధానంగా అతనికి వారు (సఅస) ఇట్లు వ్రాసిరి. ముహమ్మద్ ప్రవక్త ముసైలమ కజ్జాబ్‌కు వ్రాయునది ఏమనగా నిశ్చయముగా భూమి అల్లాహ్‌దే. అతడు తన దాసులలోని కోరిన వానిని దానికి వారసునిగా చేయును. శుభకర అంతము ధర్మబద్ధులకే లభించును. సన్మార్గమును అవలంభించిన వానికి శాంతి కలుగుగాక!

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఉత్తరమును హబీబ్ (రజి) బిన్ అన్సారి తీసుకొని పోయిరి. వారు ఈ ఉత్తరము ముసైలమకు ఇచ్చినప్పుడు అతడిట్లడిగెను. ముహమ్మద్ (సఅస) అల్లాహ్ ప్రవక్త అని నువ్వు సాక్ష్యమిస్తున్నావా? అవునని సమాధానమిచ్చిరి. నేను దైవ ప్రవక్త అని నువ్వు సాక్ష్యమిస్తున్నావా? అని

అతడు అడిగెను. నేను చెవిటి వాడిని నాకు వినిపించదని వారు బదులిచ్చిరి. ఇలా మాట దాట వేసిరి. ముసైలమ పదే పదే ఈ ప్రశ్నే అడుగుతుండెను. తాను కూడ ప్రవక్త అని వీరు విశ్వసించవలెనని అతడు ఆశిస్తుండెను. అతడు ఆశించిన విధంగా సమాధానం లభించనప్పుడు అతడు వారి శరీరములోని ఒక అవయవమును కోసివేసేవాడు. హజ్రత్ హబీబ్ (రజి) సహనము, స్థిరత్వముతో పర్వతము వలె నిలిచిరి. చివరికి అతడు వారిని ముక్కలు ముక్కలుగా నరికి వేసెను. అతని ముందే హజ్రత్ హబీబ్ (రజి) ప్రాణాలు విడిచి అమరులైరి. ఇది కేవలం ప్రవక్తుత్వ ప్రకటన కాదు అతడు హింసకు దిగుతుండెను. తనను ప్రవక్తగా నమ్మని వ్యక్తితో అతడెలా వ్యవహరించెను. ముసైలమ యమామలో తిరుగుబాటుకు పాల్పడెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన అధికారి హజ్రత్ సుమామ బిన్ ఉసాల్‌ను అతడు యమామ నుండి గెంటివేసెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత హజ్రత్ అబూబక్ర్ (రజి) తిరుగుబాటుదారుల వైపు వివిధ సైన్యములను పంపించిరి. అప్పుడు హజ్రత్ ఇక్రమ (రజి) నాయకత్వములో ఒక సైన్యమును ముసైలమ వైపు పంపిరి. వారికి సహకరించుటకు హజ్రత్ షర్‌హబీల్ (రజి) బిన్ హసనను పంపించిరి. షర్‌హబీల్ చేరుకోకముందు ముసైలమతో యుద్ధమును ప్రారంభించకని హజ్రత్ ఇక్రమ (రజి)ను హజ్రత్ అబూబక్ర్ (రజి) ఆదేశించిరి. కాని హజ్రత్ ఇక్రమ (రజి) తొందరపాటుకు గురై విజయము తన పేరున వ్రాయించుకోవాలని హజ్రత్ షర్‌హబీల్ (రజి) చేరుకోకముందే యమామ ప్రజలపై దాడి చేసిరి. కాని వారు ఆపదలో చిక్కుకొని, ఓటమికి గురైరి. కావున తదుపరి ఆదేశములు అందే వరకు అక్కడే ఆగాలని హజ్రత్ షర్‌హబీల్ (రజి)ను హజ్రత్ అబూబక్ర్ (రజి) ఆదేశించిరి.

తర్వాత హజ్రత్ ఖాలిద్ (రజి) బిన్ వలీద్‌ను ముసైలమ వైపు హజ్రత్ అబూబక్ర్ (రజి) పంపిరి. అనంతరం వారికి సహకరించుటకు, వారిని వెనుక రుండి రక్షించుటకు హజ్రత్ సలీద్ (రజి) నాయకత్వములో మరింత సైన్యమును పంపిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) బిన్ వలీద్ బుతాహ్ ప్రాంతములో ఆ సైన్యము కొరకు ఎదురు చూస్తుండిరి. వీరందరు వారి వద్దకు చేరుకున్న తర్వాత యమామ వైపు బయలు దేరిరి.

యుద్ధము ప్రారంభము కాక ముందే బనూ హనీఫలోని ఒక నాయకుణ్ణి ముస్లిములు బంధించిరి. కథనములో ఇట్లు గలదు. ముజాఅ బిన్ మురార బనూ హనీఫా నాయకుడు ఒక బృందమును తీసుకొని బయటకు వచ్చెను. ముస్లిములు అతణ్ణి, అతని సహచరులను పట్టుకొనిరి. హజ్రత్ ఖాలిద్ అతని సహచరులను హతమమార్చిరి. వారిలోని ఒక వ్యక్తి సారియ బిన్ ముసైలమ బిన్ ఆమిర్ ఇట్లు సలహా ఇచ్చెను. మీరు యమామ ప్రజల గురించి ఏమైనా మంచి చెడు భావిస్తున్నచో ముజాఅను బ్రతకనివ్వండి. ఎందుకనగా ఇతడు యుద్ధముకు గాని శాంతికి గాని మీకు సహకరించును. వారికి అతని మాట నచ్చెను. కనుక ముజాఅను హత్య చేయకుండా సజీవంగా వుంచిరి.

హజ్రత్ ఖాలిద్ యమామ వైపు బయలు దేరిరి. సంపూర్ణ ప్రణాళిక రూపొందించిరి. వారు (రజి) హజ్రత్ షర్‌హబీల్ (రజి)ను ముందుకు పంపిరి. ఇస్లామీయ సైన్యమును ఐదు భాగాలలో విభజించిరి. యుద్ధము ప్రారంభము కాక ముందు ఇది చివరి సర్దుబాటు. యుద్ధ నిపులైఋన ముసైలమ అనుయాయుల సంఖ్య 40 వేలు లేదా ఒక కథనము ప్రకారము ఒక లక్ష వరకు లేదా అంత కంటే ఎక్కువే వుండెను. కాని ముస్లిములు 10 వేట కంటే కొంచెం ఎక్కువ మాత్రమే ఎక్కువుండిరి. బనూ హనీఫా మరియు ముస్లిముల మధ్య అఖ్రబా ప్రాంతములో భీకర యుద్ధము జరిగెను. ముస్లిములు ఇంతకు ముందు

ఇంతటి భీకర యుద్ధమునకువెన్నడు తలపడలేదు. కావున ముస్లిములు పరాజయం పాలైరి. ఇస్లాం సైన్యము వెనుకకు జరిగినను హజ్రత్ ఖాలిద్ (రజి) బిన్ వలీద్ ధైర్య, సాహసాలు, నిలకడ, సంకల్పములో ఎలాంటి తగ్గుదల ఏర్పడలేదు. వారు గట్టిగా అరిచి తమ సైన్యముతో ఇట్లనిరి. ఓ ముస్లిములారా! గుంపులు గుంపులుగా విడిపోండి. తద్వారా అందరికంటే గొప్పగా ఏ తెగవారు పోరాడారో మేము తెలుసుకోగలము. ఈ ప్రకటనతో వారు (రజి) అన్ని తెగలలో ఒక నూతనోత్సాహము నింపి ముందడుగు వేయుటకు పిలుపునిచ్చిరి.

గౌరవనీయ అనుచరులు పరస్పరం ఒకరు మరొకరిని ఉత్సాహపరుస్తు ఇట్లనుతుండిరి. ఓ బఖ్రా అధ్యాయపు ప్రజలారా! నేడు మంత్రము విఫలమైనది. హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ సగం మోకాళ్ల వరకు భూమి త్రవ్వి తమను తాము అందులో నాటుకొనిరి. వారు (రజి) హనూత్ (శవమునకు రుద్దే మసాలా) రుద్దుకొనిరి. అనగా మరణించిన తర్వాత ప్రజలు తనను సమాధి చేసే బదులు తానే సమాధి అవుతున్నట్లు చేసుకొని నేను ప్రాణ త్యాగమునకు సిద్ధమని వ్యక్తపరుస్తుండిరి. వారు శవ వస్త్రములు ధరించి శత్రువుతో పోరాడుటకు సిద్ధమై చివరికి అమరులైనారని ఒక కథనములో గలదు. ఇంకా ఈ ప్రస్తావన ఇన్ షాఅల్లాహ్ కొనసాగునని హుజూర్ తెలిపిరి.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా గౌ॥ అబ్దుస్సలాం అమరులు తండ్రి మాస్టర్ మునవ్వర్ అహ్మద్ గారు ఓకాడ పాకిస్తాన్ అమరులైన సంఘటన వివరములు తెలిపి వారి సద్గుణములను ప్రస్తావించడంతో పాటు కీ॥ శే॥ గౌ॥ జుల్ఫిఖార్ అహ్మద్ తండ్రి షేఖ్ సాదుల్లాహ్ ఫైసలాబాద్ పాకిస్తాన్, గౌ॥ మలిక్ తబస్సుమ్ మఖ్సూద్ కెనడా గారి సద్గుణములను ప్రస్తావించి వీరందరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్లిల్హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉ జ్కురుల్లాహ యజ్కురుకుం వద్వూహు యస్తజిబ్లకుం వలజిక్రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |